


# సూర్య


నేటి దినపత్రిక

www.suryaa.com

## నిజామాబాద్
## కామారెడ్డి

సోమవారం 7 జూలై 2025 5 పేజీలు




# "కార్పొరేట్" పేరుతో మోసం

- గుర్తింపు లేకుండానే తరగతుల నిర్వహణ..
- విద్యా ప్రమాణాలకు విరుద్ధంగా ఫేక్ ప్రచారాలు
- విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో!

**సూర్య -బాన్సువాడ.**

"కార్పొరేట్ స్టాండర్డ్ విద్య", "హైదరాబాద్ ఉపాధ్యాయులు", "అంతర్జాతీయ మాధ్యమం" అనే మాటలతో తల్లిదండ్రుల్ని ఆకర్షించే బాన్సువాడలోని ఒక ప్రైవేట్ విద్యాసంస్థ అసలు వాస్తవం బయటపడుతోంది. విద్యాశాఖ అవసరమైన ధ్రువపత్రాలు అడిగితే సకాలంలో వాటిని సమర్పించలేక, డిఈఓ కార్యాలయం స్పష్టంగా గుర్తింపు నిరాకరించినా, యాజమాన్యం అడ్డగోలుగా తరగతులు కొనసాగిస్తూ, తల్లిదండ్రులను మభ్యపెడుతోంది. భూటకపు ప్రచారాలతో తల్లిదండ్రుల్ని మభ్యపెడుతూ., ఆశలురేపుతున్నారు."గుర్తింపు వచ్చేస్తోంది", "అదిగో వస్తుంది, ఇదిగో వస్తుంది," అంటూ అసత్యప్రచారాలుగా విస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను అయోమయానికి గురిచేస్తున్నారు. 2లో

### బోధన్ డివిజన్‌లో ప్రైవేటు నిర్మాణాలకు
# ఇసుక కష్టాలు...

- ఇసుక కొరతతో ఆగిన నిర్మాణాలు
- పనులు లేక భవన నిర్మాణ కార్మికుల ఆర్థిక ఇబ్బందులు...
- అధికారులకు కార్మికుల కష్టాలు పట్టవా
- ప్రభుత్వ ఆదాయానికి అడ్డుకట్ట వేస్తున్న అధికారులు
- అధిక ధరకు ఇసుకను కొనుగోలు చేసే పరిస్థితులు
- డివిజన్ ఐపిఎస్ అధికారి నిర్ణయాలతో భవన నిర్మాణ కార్మికులకు తీవ్ర కష్టాలు.

**సూర్య బోధన్ రూరల్**

నిజామాబాద్ జిల్లా బోధన్, సాలురా మండలాలలో ప్రైవేటు ఇండ్ల నిర్మాణానికి ఇసుక కొరత ప్రైవేటు నిర్మాణాలు గత ప్రభుత్వంలో డబల్ బెడ్ రూములు నిర్మించుకుంటున్న లబ్ధిదా రులు, భవన నిర్మాణ కార్మికులు తీవ్ర ఇబ్బం దులకు గురి అవుతున్నారు. ఇసుక కొరతతో నిర్మాణదారులు చేసే దేమీ లేక ప్రైవేటు స్టాక్ పాయింట్ల వద్ద అధిక ధరలకు ఇసుక కొనుగోలు (మిగతా 2లో)





# నియోజకవర్గ ప్రజల సేవకే నా జీవితం అంకితం

### - ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు




**సూర్య నిజాంసాగర్**

జుక్కల్ నియోజకవర్గం ప్రజల సేవకే తన జీవితం అంకితం అని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు అన్నారు. జుక్కల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తన లక్ష్యమన్నారు. ఆదివారం ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా పిట్లం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ప్రసంగించారు. పిట్లం మండల కేంద్రంలోని (మిగతా 2లో)

# శాంతాబాయి కుటుంబానికి తోడ్పాటు

- వృద్ధురాలి దైన్య స్థితిపై స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- సీ.ఎం ఆదేశాల మేరకు సహాయ సహకారాలు అందించేలా ఏర్పాట్లు
- కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి వెల్లడి

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి** 2లో



# "కార్పొరేట్" పేరుతో మోసం.

**సూర్య -బాన్సువాడ.**

విద్యాసంవత్సరంప్రారంభమై 25 రోజుల విలువైన సమయం గడిచిపోయింది. గతనెలవిద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే విద్యాశాఖ నుండిగుర్తింపురాలేదు. కాగామొన్నటివరకు తరగతులునిర్వహించారు .ఇటీవలపలువిద్యార్థి సంఘాలు దీనిపై ఆందోళన చేయడంతో మండల విద్యాశాఖ అధికారి స్కూల్‌ను సీజ్ చేశారు. అయినప్పటికీ,యాజవ మాన్యం బరితెగించితరగతుల ఎకొనసాగిస్తోంది. కార్పొరేట్ అంటూ హైదరాబాద్ టీచర్లు,నాణ్యమైన విద్యఅంటూప్రచారాలు చేసుకుంటున్నారు. హైదరాబాదుఉపాధ్యాయుల్నిని యమించామని ప్రచారం చేస్తూ, స్థానికంగా సెలెక్ట్ చేసిన టీచర్లతోనే పాఠశాలను నెట్టుకొస్తున్నారు. విద్యార్థుల తల్లిదం డ్రులపై అనుసరిస్తున్న మోసపూరిత ప్రకటనల తత్వాన్నిస్పష్టంచేస్తుంది. చదువుకున్నతల్లిదండ్రుల్లో నూ అవగాహన లోపంయాజమాన్యానికి వరంగా మారింది. విద్యాభ్యాసం ఉన్న తల్లిదండ్రులే ఇటువంటి స్కూల్స్ ప్రకటనలపై మోసపోతు న్నారు. "పిల్లవాడికి మంచి ఇంగ్లీష్ మాధ్యమంలో చదువు కావాలి", కాబట్టి సీబీఎస్ఈ స్టాండర్డ్ అనినమ్మితమపిల్లలనుఆపాఠశాలలో చేర్పిస్తు న్నారు. నిత్యం పాఠశాలపై ఆరోపణలు వస్తుండడంతో,..గుర్తింపు ఇదిగో వచ్చేస్తుందంటూ స్కూల్ చుట్టూ తిప్పుకుంటున్నారు. – గుర్తింపులేనిపాఠశాలలు…పిల్లల భవిష్యత్తు ప్రశ్నార్థకం. TC తీసుకునే పరిస్థితి లేదంటే తర్వాత స్కూల్‌లో అడ్మిషన్ ఎలా,బోర్డుఎగ్జామ్స్‌కు అనర్హత,ప్రభుత్వ ప్రయోజనాలు, స్కాలర్షిప్‌లు రాకపోవచ్చు ఈ పరిస్థితులుచివరికి పిల్లల మానసిక స్థితి మీద ప్రభావం చూపే అవకాశం ఉంది. పబ్లిసిటీ చూస్తే పిల్లలకు మంచి భవిష్యత్తు కాదు,అసలు పాఠశాలకు గుర్తింపు ఉందా లేదా పరిశీలించండని పలువురు విద్యావేత్తలు పేర్కొంటున్నారు. పిల్లకు మంచి భవిష్యత్తును అందించాలనే తల్లిదండుల ఆశను కార్పొరేట్ సంస్థలు తమకు అనుకూలంగా మార్చుకుంటు న్నాయని విద్యావేత్తలుపేర్కొంటున్నారు. ధనార్జనే ధ్యేయంగా పుట్టుకొచ్చినకార్పొరేట్ సంస్థలు, విద్యార్థులతల్లిదండ్రులఅవగాహనలోపాన్నివరంగా మార్చుకుంటూ,పిల్లలభవిష్యత్తునునాశనంచేస్తున్నా యని మానసిక నిపుణులు చెబుతున్నారు, బాల్యాన్ని బంది చేస్తున్న అనుమతులు లేని కార్పొరేట్ విద్యా సంస్థల నుండి పిల్లల భవిష్యత్తు నుకాపాడేబాధ్యతతల్లిదండులతోపాటువిద్యాశాఖఅ ధికారులపైఎంతైనా ఉందని విద్యావేత్తలు, మానసికనిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# శాంతాబాయి కుటుంబానికి తోడ్పాటు

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

నిజామాబాద్ జిల్లా వేల్పూర్ మండలం రామన్నపేట గ్రామానికి చెందిన 81 సంవత్సరాల వృద్ధురాలు సబ్బని శాంతాబాయి, ఆమె ముగ్గురు కుమారులు చంద్రమోహన్, హరిచరణ్, సాయిరాంలకు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి ఆదేశాల మేరకు ప్రభుత్వ పరంగా అవసరమైన తోడ్పాటును అందిస్తామని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు. బాధిత కుటుంబానికి వారు కోరిన రీతిలో సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. పుట్టుకతోనే అంధులుగా జన్మించిన ముగ్గురు కుమారులకు సపర్యలు చేయడానికి వృద్ధురాలు శాంతాబాయి ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ప్రసార మాధ్యమాల ద్వారా తెలుసుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు మానవీయ కోణంలో స్పందిస్తూ, శాంతాబాయి కుటుంబానికి అవసరమైన తోడ్పాటును అందించాల్సిందిగా ఆదేశించారని కలెక్టర్ తెలిపారు. ఈ మేరకు బాధిత కుటుంబాన్ని జిల్లా అధికారులతో కూడిన బృందం ఆదివారం వారి ఇంటికి వెళ్లి పరామర్శించారని అన్నారు. ప్రభుత్వం తరపున శాంతాబాయికి వృద్ధాప్య పెన్షన్, ఆమె ముగ్గురు కుమారులకు దివ్యాంగుల పెన్షన్ వస్తోందని వెల్లడించారు. శాంతాబాయి కుటుంబం ముందుకు వస్తే, ప్రభుత్వ భాగస్వామ్యంతో డిచ్ పల్లి మండలం రాంపూర్ లో అన్ని వసతులతో కొనసాగుతున్న వృద్ధాశ్రమంలో చేర్పించి, తగిన సదుపాయాలు కల్పించేలా ఏర్పాట్లు చేస్తామని కలెక్టర్ వెల్లడించారు. స్వగ్రామంలోనే ఉండాలని వారు కోరుకుంటే, స్థానికంగానే వారికి అవసరమైన సదుపాయాలు, సహకారం అందించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ విషయమై ఇప్పటికే అధికారులతో చర్చించామని, బాధిత కుటుంబానికి ఆసరాగా నిలిచేలా అందుబాటులో ఉన్న అన్ని అవకాశాలను పరిశీలిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వపరంగా పూర్తి స్థాయిలో అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని కలెక్టర్ భరోసా కల్పించారు.

# నియోజకవర్గ ప్రజల సేవకే నా జీవితం అంకితం

**(మొదటి పేజి తరువాయి)**

సాయి గార్డెన్ లో ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు గారి జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల మధ్య అంగరంగ వైభవంగా జరిగాయి. ముందుగా తిమ్మనగర్ రోడ్ దగ్గర తమ అభిమాన నాయకుడు తోట లక్ష్మీ కాంతారావు గారికి ఘన స్వాగతం పలికి అక్కడి నుండి సాయి గార్డెన్ వరకు భారీ ర్యాలీగా వెళ్లారు.. గజ మాలలు, పుష్పగుచ్చాలు, శాలువాలతో ఎమ్మెల్యే గారిని ఘనంగా సత్కరించారు.. జన్మదిన వేడుకలలో ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.. ప్రత్యేకంగా తయారు చేసిన భారీ కేకులను ఎమ్మెల్యే గారి చేత కట్ చేయించి తమ అభిమాన నాయకుడికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.. కొందరు అభిమానులు, కార్యకర్తలు ప్రత్యేకంగా తయారు చేయించిన ఫోటో ఫ్రేమ్ లను ఎమ్మెల్యే గారికి బహూకరించారు.. ఈ వేడుకలలో కళాకారుల ఆట పాటలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఎమ్మెల్యే గారి జన్మదినం సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు పలు సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. జన నాయకుడి జన్మదిన వేడుకలతో జుక్కల్ నియోజకవర్గం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ.. తన జన్మదినం జుక్కల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజల మధ్య జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని చెప్పారు.. జుక్కల్ ప్రజలకు సేవ చేయడానికి తన జీవితాన్ని అంకితం చేస్తున్నాని అన్నారు.. నియోజకవర్గ ప్రజల దీవెనలు, ఆశీస్సులు,ప్రేమాభిమానాలు ఎల్లప్పుడూ ఇలాగే ఉండాలని కోరుకున్నారు.. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని, ప్రతీ



పేదవాడికి సంక్షేమ పథకాలు చేరవేస్తానని, ప్రతీ గ్రామానికి బీ.టీ రోడ్లు వేస్తానని భరోసా ఇచ్చారు. సోమవారం మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నియోజకవర్గ పర్యటనకు విచ్చేసి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేస్తారని, అందరూ భారీ సంఖ్యలో పాల్గొని మంత్రి గారికి కృతజ్ఞతలు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు.

# టీపీసీసీ జనరల్ సెక్రెటరీ సన్మానం

**సూర్య- బిక్కనూర్**

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మండలంలోని రామేశ్వర్ పల్లి గ్రామా నికి చెందిన బద్దం ఇంద్రకరణ్ రెడ్డి ఇటీవల టీపీసీసీ జనరల్ సెక్రటరీగా నియమితులైన సందర్భంగా ఆదివారం జిల్లాలోని పలు మండలాలకు చెందిన పార్టీ సీనియర్ నాయకులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. 40 సంవత్సరాలుగా పార్టీ కోసం అంకితభావంతో పనిచేస్తున్న ఇంద్రకరణ్ రెడ్డి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు సాధించాలన్నారు. అనంతరం ఇంద్రకరణ్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తనపై నమ్మకంతో కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ, అదిలాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బాధ్యతలను అప్పగించిందని, పార్టీ పెట్టుకున్న ఆశలను వమ్ము చేయకుండా తన వంతు కృషి చేస్తానన్నారు.



# బోధన్ డివిజన్‌లో ప్రైవేటు నిర్మాణాలకు ఇసుక కష్టాలు

**(మొదటి పేజి తరువాయి)**

చేసుకుంటూ ఇల్లు గొల్ల చేసుకుంటున్నారు. ఇసుక కొరతతో 3,500 ఉన్న ట్రాక్టర్ ఇసుక ధర ప్రస్తుతం 5,000 నుండి 6,000 వరకు చెల్లించవలసి వస్తుంది. గత నెల వరకు మందర్న,సిద్దాపూర్ ఇసుక పాయింటుల నుండి వారానికి రెండు రోజులు ఒక్కో ట్రాక్టర్ కు 660 రూపాయలు డిడి తీసుకొని రెవిన్యూ అధికారులు అనుమతి ఇచ్చేవారు. గత నెల రోజులుగా కేవలం ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికే ఇసుక అనుమతులు ఇవ్వడంతో ప్రైవేటు నిర్మాణాలకు అధికారులు అడ్డుకట్ట వేస్తున్నారు. దీంతో ప్రైవేటు ఇంటి నిర్మాణ పనులు ఎక్కడికక్కడ ఆగిపోయి నెత్తికి చేతులు పెట్టుకునే పరిస్థితిలు ఏర్పడుతున్నాయి. నిర్మాణదారులు రెవెన్యూ అధికారులకు తమ గోడును విన్నవించిన పట్టించుకోవడం లేదని ఇంటి నిర్మాణాలు చేసుకు ంటున్నా ప్రజలు ఆగ్రహానికి లోనవుతున్నారు. స్థానిక ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి స్పందించి ప్రైవేటు ఇంటి నిర్మాణాలకు ఇసుకను రవాణా చేసే విధంగా అధికారులను ఆదేశించాలని కోరుతున్నారు. ప్రైవేటు నిర్మాణాల కొరకు ఇసుకకు అనుమతులు ఇవ్వకుండా ప్రభుత్వ ఖజానా కు బోధన్ డివిజన్ అధికార యంత్రాంగం అడ్డుకట్ట వేస్తుంది అనడంలో అతిశయోక్తి లేదని చెప్పవచ్చు. ఐఏఎస్ డివిజన్ అధికారి ఏకపక్ష నిర్ణయాలతో భవన నిర్మాణ కార్మికులు వేల సంఖ్యలో కష్టాలను చవిచూస్తున్నారు. చేసేది ఏమీ లేక వస్తున్న ఉండాల్సిన పరిస్థితులు లేకపోలేదు. ప్రైవేటు భవనాల నిర్మాణ పనులు ఎక్కడికక్కడ ఆగిపోవడంతో ఇండ్లను నిర్మించుకునే వారు సైతం అధిక రేటును వెచ్చించి ఇసుకను కొనుగోలు చేయవలసిన పరిస్థితిలు ఏర్పడుతున్నాయి. డివిజన్ ఐఏఎస్ అధికారి ఇప్పటికైనా ప్రైవేటు నిర్మాణాలకు కూడా ఇసుకను తరలించు కోవడానికి అనుమతులు ఇవ్వాలని బోధన్ డివిజన్ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు

**- నిజామాబాద్ ఏసిపి రాజ వెంకట్ రెడ్డి వెల్లడి**

**సూర్య ఇందల్వాయి**



డిచ్పల్లి సర్కిల్ కార్యాలయంలోని కొన్ని ప్రమాదకరమైన అధికంగా రోడ్డు ప్రమాదంలు జరిగి అనేకమంది మృతి చెందుతున్న కారణంగా అట్టి ప్రాంతాలను ఏసిపి రాజా వెంకట్ రెడ్డి సందర్శించి అట్టి ప్రాంతాలలో ప్రమాదాలు జరగకుండా హైవే అథారిటీ పోలీసులు తగు చర్యలు తీసుకోవాలని ఈ మేరకు ఆయన ఆదివారం ఇందల్వాయి, డిచ్పల్లి, జక్రంపల్లి మండలాలు పై నుంచి వెళ్తున్న జాతీయ రహదారి 44 పై ఉన్న ఎక్కువ ప్రమాదాలు జరిగే ప్రదేశాలు బ్లాక్ స్పోర్ట్స్ ను ఎసిపి రాజా వెంకట రెడ్డి సందర్శించడం జరిగింది. రోడ్డు ప్రమాదాలు ఎక్కువ జరుగుతున్న ప్రదేశాలను సందర్శించి రోడ్డు ప్రమాదాలకు గల కారకాలు తెలుసుకొని రోడ్డు ప్రమాదాల నివారణకై తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. మరియు ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటే రోడ్డు ప్రమాదాలు నివారించవచ్చు అనేదాని పై నేషనల్ హైవే సిబ్బందికి మరియు వాటి సంబంధిత డిపార్ట్మెంట్లకు సూచనలు ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో డిచ్పల్లి సీఐ వినోద్, ఎస్సై ఇందల్వాయి సందీప్, డిచ్పల్లి సిబ్బంది మరియు నేషనల్ హైవే సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు కామారెడ్డి జిల్లాలో రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పర్యటన

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లాలో సోమవారం రాష్ట్ర రోడ్డు భవనాల సినిమా టోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జిల్లాలో పర్యటిస్తున్నారు. ఆయన పర్యటన సందర్భంగా కామారెడ్డి జిల్లాలో ఉదయం 11:40 గంటలకు జుక్కల్ నియోజకవర్గంలో మద్దెల చెరువు నుండి పిట్లం రోడ్డు తిమ్మానగర్ వద్ద 4.86 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన హై లెవెల్ బ్రిడ్జి ను ప్రారంభిస్తారు. మధ్యాహ్నం 12 10 గంటలకు బిచ్కుంద నుండి డోంగ్లి వరకు 13.20 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించే రోడ్డు పనులకు శంకుస్థాపన. మధ్యాహ్నం 12:30 కు స్థానిక ఎమ్మెల్యే లక్ష్మి కాంతారావు జిల్లా ప్రజాప్రతి నిధులు సీనియర్ నాయకులతో కలిసి పబ్లిక్ మీటింగ్లో పాల్గొంటారు. మధ్యాహ్నం ఒంటిగంటకు రాష్ట్ర ప్రభుత్వము మళ్ళీ చేస్తున్న పలు అభివృద్ధి సంక్షేమ పథకాలపై జిల్లా కలెక్టర్ పలువురు జిల్లా ఉన్నతాధికారులతో జుక్కల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహిస్తారు. మధ్యాహ్నం ఒంటిగంట 45 నిమిషాలకు ఇటీవల అకాల మరణం చెందిన సీనియర్ జర్నలిస్టు దత్తు రెడ్డి కుటుంబాన్ని పరామర్శిస్తారు అనంతరం తిరిగి హైదరాబాద్ వెళ్తారు.

# విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం రైతన్నకు శాపం

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



ఖరీఫ్ సీజన్ ప్రారంభమై నెల రోజులు గడుస్తున్న విద్యుత్ అధికారుల అలసత్వం ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్యం వల్ల రైతులు అన్నమో రామచంద్ర అంటున్నారని టిఆర్ఎస్ నాయకుల ఆరోపించారు. రామారెడ్డి గ్రామంలో ఎస్ ఎస్ 25 ఎస్ఎస్ 16 ఎస్-ఎస్18 ఎస్ఎస్ 9 ఎస్ ఎస్ 4 5 వ్యవసాయ ట్రాన్స్ఫార్మర్ల వద్ద విద్యుత్ వైర్ లూజుగా ఉన్నాయని దీనివల్ల తరచుగా ట్రాన్స్ఫార్మర్లు కాలిపోతున్నాయని రైతుల అధికారుల దృష్టికి తెచ్చిన పట్టించుకోవడంలేదని వారు ఆరోపించారు ఈ విషయంపై మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు మాజీ ఎంపీపీ దశరథ్ రెడ్డి స్వయంగా విద్యుత్తు డి ఈని కలిసి సమస్య వివరిస్తే పది రోజులుగా కాలిపోయిన ట్రాన్స్ఫార్మర్ మరమ్మతులు చేయకపోగా వెంటనే చేయాలని డి ఈ ఆదేశాలతో ట్రాన్స్ఫార్మర్ చేశారు. అలాగే అవసరమైన రెండు స్తంభాలను కూడా ఇవ్వాలని ఆదేశించారు.అయినప్పటికీ ట్రాన్స్కో ఏఈ ఆయన సిబ్బంది పట్టించుకోవడంలేదని రైతులు బారాసా నాయకులకు తెలిపారు.ఇప్పటికే నిజామాబాద్ జిల్లాలో పనిచేసిన విద్యుత్తు A E అక్కడ సరిగా పనిచేయక పనిష్మెంట్ మీద రామారెడ్డికి పంపినప్పటికి ఆయన పనితీరులో ఎలాంటి మార్పు కనిపించకపోవడంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా విద్యుత్ ఉన్నతాధికారులు దీనిపై విచారణ జరిపి రైతులకు న్యాయం చేయాలని ఈ సమావేశంలో కాలభైరవ స్వామి దేవాలయ మాజీ చైర్మన్ సతీష్ గుప్తా మండల యూత్ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి లింబాద్రి నాయక్ సంజీవరెడ్డి పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు జన్మదిన వేడుకలు

**సూర్య నిజాంసాగర్**




జుక్కల్ నియోజకవర్గంలోని గ్రామాల్లో ఆదివారం జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంత రావు జన్మదిన వేడుకలను నాయకులు, కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు. ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావుకు నాయకులు కార్యకర్తలు కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా నియోజకవర్గంలోని గ్రామాల్లో నాయకులు కార్యకర్తలు కేకులను కట్ చేశారు. ప్రభుత్వాసుపత్రుల్లో రోగులకు పండ్లను పంపిణీ చేశారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ నాయకులు, కార్యకర్తలు రక్తం దానం చేశారు. ఉమ్మడి నిజాంసాగర్ మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యేకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు.నిజాంసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున్, పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మనోజ్ కుమార్, ఎన్నారై భాస్కర్ రెడ్డి, ఏఎంసి డైరెక్టర్ రాజారాం,సవాయిసింగ్,లోక్యా నాయక్, ఆకాష్, నాగభూషణం గౌడ్, కాలేక్, సంతోష్ రాథోడ్, గంగి రమేష్, సిద్దు రెడ్డి, తోటరాజు, అనీస్, గాండ్ల రమేష్, రాము రాథోడ్, మాజీ ఉపసర్పంచ్ దత్తు, అజయ్ రెడ్డి, ఆగమయ్య, జగన్, సాకలి సాయిలు, రమేష్ గౌడ్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.



## నూతన ఎస్సైను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య, నాగిరెడ్డిపేట్**

నాగిరెడ్డిపేట్ మండల నూతన ఎస్సై గా భార్గవ్ గౌడ్ శుక్రవారం పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీధర్ గౌడ్, కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆదివారం ఎస్సై భార్గవ్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీధర్ గౌడ్ మాట్లాడుతూ.. శాంతి భద్రత పరిరక్షణకు కృషి చేయాలన్నారు.మండలంలో కొంతమంది యువత చెడు వ్యాసనాలకు అలవాటు పడుతున్నారని, చెడు మార్గం నుంచి మంచి మార్గానికి వచ్చేలా కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీధర్ గౌడ్,వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు రామచంద్రారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి దివిటి కిష్టయ్య, నాయకులు, ఇమామ్,శివకుమార్,బాల్రెడ్డి, శ్రీరామ్ గౌడ్, సురేందర్ గౌడ్, జీవరత్నం, ప్రభు గౌడ్, గులాం హుస్సేన్, ఫారుక్, లక్ష్మా గౌడ్,ఖలీం,బన్సీ, యాదగిరి, అనంతరాజు, పండరి, తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా మొహరం వేడుకలు

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండలం లోని పోల్కంపేట్ గ్రామంలో వివిధ గ్రామాల్లో మొహరం పండగ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు.గత తొమ్మిది రోజులగా హస్సెన్, హుస్సేన్,మౌలాలి, నాలేహజాద్,ఖాసీందుల పీరులు ప్రత్యేక ప్రార్థనలు పూజలు అందుకు న్నాయి.గ్రామస్తులు పీర్లకు కుడుకలు,బెల్లం,బియ్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.గ్రామీణ ప్రాంతాల్లో మొహరం పండుగను గ్రామస్తులు అసైదుల ఆటలతో బతుకమ్మ పాటలతో తొమ్మిది రోజులుగా మొహరం పండగ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.కుల మతాలకతీతంగా జరుపు కునే మొహరం పండుగ గ్రామీణ ప్రాంతాల్లో పండగ వాతావరణం సంతరి ంచుకుంది. త్యాగాలకు ప్రతిరూపమే మొహరం పండుగ అని పలువురు పెద్దలు పేర్కొన్నారు. లింగంపేటలో మొహరం పండగ పురస్కరించుకొని మసీద్ వద్ద హైకోర్టు సీనియర్ న్యాయవాది మహమ్మద్ మోహిన్ ఖాద్రి కుటుంబ సభ్యులు ప్రజలకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. లింగంపేట్ ప్రజలు పీర్ల వద్ద మొక్కులు తీర్చుకొని తమ కోరికలు నెరవేర్చా లని వేడుకొని యువకులు అసైదుల ఆటలు ఆడారు.రాత్రి 12 గంటలకు అన్ని పీర్లు కలుసుకున్నాయి.అంతరం పీర్లను నిమజ్జనం చేశారు.ఈ కార్యక్రమంలో పోల్కంపేట గ్రామానికి చెందిన మహమ్మద్ సాజిద్ ఖాన్, సయ్యద్ మోహిద్,గ్రామ పెద్దలు,ప్రజలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి పొందినందుకు డాక్టర్ పుట్ల అనిల్ కు సన్మానం

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన డాక్టర్ పుట్ల అనిల్ కుమార్ కానిస్టేబుల్ నుండి హెడ్ కానిస్టే బుల్ గా పదోన్నతి పొందినందుకు గాను కామారెడ్డి రక్తదాతల సమూహం, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్), పరంజ్యోతి అమ్మ భగవాన్ సేవా సమితి ల ఆధ్వర్యంలో ఈ రోజు సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ కానిస్టేబుల్ గా విధులను నిర్వహి ంచడమే కాకుండా కామారెడ్డి రక్తదాతల సమూహ ప్రధాన కార్యద ర్శిగా తల సేమియా వ్యాధి చిన్నారుల కోసం రక్తదాన శిబిరాలను నిర్వహిస్తూ వ్యక్తిగతంగా 25 సార్లు రక్తదానం చేసి,కానిస్టేబుల్ గా ఉంటూనే దేశంలోనే అత్యున్నత విద్య అయిన జంతు శాస్త్రంలో డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ పిహెచ్డిని పూర్తి చేసుకోవ డం తెలంగాణ పోలీసు శాఖకి గర్వకారణంగా నిలిచారని అన్నారు.భవిష్యత్ లో మరిన్ని ఉన్నత పదవులను పొందాలని ఆకాంక్షిం చారు.ఈ కార్యక్ర మంలో కామారెడ్డి రక్తదాతల సమూహ ఉపాధ్యక్షులు ఎర్రం చంద్రశేఖర్, పర్ష వెంకటరమణ,డాక్టర్ వేదప్రకాష్, జమీల్ హైమద్,గంప ప్రసాద్, జాలిగామ శ్రీకాంత్ లు పాల్గొనడం జరిగింది.

## ఇందూర్ లో సందడి చేసిన యాంకర్ అనసూయ భరద్వాజ

**సూర్య ఇందూర్..**

జిల్లా కేంద్రంలోని హైదరాబాద్ రోడ్డులో ఓ సిల్వర్ జ్యుయలరీ షోరూం ఓపెనింగ్ కార్యక్రమానికి హాజరైన యాంకర్ అనసూయ భరద్వాజ సందడి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తాతో కలిసి షోరూంను ప్రారంభించారు.ఈ సందర్భంగా నటి అనసూయ భర ద్వాజ్ మాట్లాడుతూ నిజామాబాద్ కు రావడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఇందూరులో తనకు ఇంత మంది అభిమానులు ఉండడం చూస్తుంటే ఎంతో సంతోషంగా ఉందని పేర్కొన్నారు. తొలి ఏకాదశి రోజు పర్వదినాన మహిళామణుల కోసం షోరూం ప్రారంభించడం శుభసూచక మని అన్నారు. మహిళల ఇష్టాలకు తగినట్లు షోరూంలో డిజైన్లు ఉన్నాయని తెలిపారు. అనంతరం పలువురు అభిమానులు ఆమెతో సెల్ఫీలు దిగారు

## బాసర త్రిబుల్ ఐటీకి ఎంపికైన ప్రభుత్వ పాఠశాల విద్యార్థినిలు

**సూర్య- బిక్కనూర్**




ప్రతిష్టాత్మకమైన బాసర త్రిబుల్ ఐటీకి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశా లలో చదివిన వంశిక, సహస్ర లు ఎంపికైనట్లు పాఠశాల ఉపాధ్యా యుడు తమ్మల రాజు తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివి పదవ తరగతిలో కూడా ఉత్తమ ఫలితాలు సాధించారని, త్రిబుల్ ఐటీ లో సీట్లు సాధించడం పట్ల విద్యార్థినిలను పాఠశాల ఉపాధ్యాయులతో పాటు మండల వాసులు అభినందించారు. అనంతరం ఉపాధ్యాయుడు రాజు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఉత్తమ బోధన అందించే ఉపాధ్యాయులు ఉన్నారని, ఈ విద్యా సంవత్సరం పెద్ద సంఖ్యలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదివేందుకు విద్యార్థిని విద్యార్థులు అడ్మిషన్లు తీసుకున్నట్లు ఆయన వివరించారు.

## విద్యుత్ ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలి

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రంలోని స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ కార్యాల యంలో ప్రతి సోమవారం నిర్వహించే విద్యుత్ ప్రజావా ణిని సద్వినియోగం చేసుకో వాలని, విద్యుత్ శాఖ మండల ఏ ఈ సంకీర్త్ చెప్పారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ విద్యుత్ సమస్యలు ఏమైనా ఉంటే లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయాలని, విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని, ఈ అవకాశాన్ని మండల వాసులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## రామేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే దంపతులు

**సూర్య నిజాంసాగర్**



జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు ఆయన జన్మదినం సందర్భంగా ఆదివారం పిట్లం మండ లంలోని చిన్న కొడప్గల్ గ్రామ శివారులో గల రామేశ్వర ఆలయంలో ఆయన భార్య తోట అర్చనతో కలిసి శివుడికి అభిషేకం చేసి, ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చీకోటి మనోజ్ కుమార్,నిజాంసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్, ఎన్నారై భాస్కర్ రెడ్డి, పిట్ల మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అడ్వకేట్ రాంరెడ్డి, జుక్కల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇమ్రోజ్, లతోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గోమాతకు అంత్యక్రియలు

**సూర్య- నవీపేట్**




హిందూ సాంప్రదాయంలో గోవు ఎంతో పవిత్రమైన దిగా, దైవ స్వరూపంగా పరిగణిస్తూ పూజిస్తారు. అలా దైవంగా కొలిచే మండల కేంద్రంలో గల హనుమాన్ ఆలయానికి చెందిన గోమాత అనారోగ్యంతో ప్రాణాలను కోల్పోగా రోజు కళ్ళ ముందు తిరిగే మూగ జీవి మృతి చెందడంతో స్థానికులంతా ఏకమై కడసారి ఘనంగా వీడ్కోలు పలికారు. హిందూ సాంప్రదాయ పద్ధతిలో ఆ గోమా తకు ఆదివారం అంత్యక్రియలు నిర్వహించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సాయిలు, మల్లపురం ప్రవీణ్ మంత్రి రాజేందర్ గౌడ్, గంగోని రాము, సుంకరి రాజు, బండారి రాజశేఖర్, గడ్డం అరవింద్ రెడ్డి, నవీన్, రక్షిత్ రెడ్డి, అరవింద్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి కార్యకర్త కు అండగా ఉంటాం...!

## - ధైర్యం చెప్పి లక్ష రూపాయలు అందించిన మాజీ ఎంపీ బి బి పాటిల్

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి మండల కేంద్రంలోని మల్కాపూర్ గ్రామంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు నర్సింలు గారి ఇల్లుని కక్షపూరితంగా, ఇల్లుకు సంబంధించిన అన్ని పత్రాలు సరిగ్గా ఉన్నప్పటికీ వాటిని అలాగే అధికారులను స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆధీనంలో ఉంచుకొని ఆయనను ఆర్థికంగా ఇబ్బంది పెట్టడానికి తన ఇల్లుని కూల్చివేయడం



జరిగిందని ఈ విషయం తెలుసుకున్న జహీరాబాద్ మాజీ పార్లమెంట్ సభ్యులు బిబి పాటిల్ భారతీయ జనతా పార్టీ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు నీలం చిన్నరాజులు , జుక్కల్ మాజీ శాసన సభ్యురాలు అరుణతార,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాణాల లక్ష్మారెడ్డి , జిల్లా నాయకులు రవీందర్ రావు , లింగారావు, ఎల్లారెడ్డి మండల పార్టీ కార్యకర్తలు పదాధికారులందరూ వెళ్లి బాధితుడికి సంఘీభావం తెలిపి బిజెపి కార్యకర్తలకు అండగా బిజెపిపార్టీ ఎల్లప్పుడూ ఉంటుందని న్యాయపరమైన పోరాటానికి పార్టీ అండగా నిలుస్తుందని జహీరాబాద్ మాజీ ఎంపీ బి బి పాటిల్ నరసింహులుకు ధైర్యం చెప్పారు, అనంతరం వారిని ఆర్థికంగా ఆదుకోవడానికి పార్లమెంట్ సభ్యులు ఆర్థిక సహాయం చేసి వారికి అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు ,అనంతరం పార్టీ నాయకులు జిల్లా అధ్యక్షులు , తదుపరి ప్రణాళిక గురించి కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు ఎవరు కూడా అధైర్య పడద్దని నియోజకవర్గంలో ఏ కార్యకర్తకు ఇతర పార్టీల నాయకుల వల్ల నష్టం జరగకుండా భారతీయ జనతా పార్టీ నాయకులు అండగా ఉంటారని కార్యకర్తలకు ధైర్యంగా ఉండాలని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ సెన్సార్ బోర్డ్ మెంబర్ రామకృష్ణ, ఎల్లారెడ్డి మాజీ సర్పంచ్ బత్తిని దేవేందర్, మాజీ ఎంపీపీ నక్క గంగాధర్, బిజెపి స్టేట్ కౌన్సిల్ నెంబర్ బాలకిషన్, సెన్సార్ బోర్డ్ డైరెక్టర్ రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ 39 వ వర్ధంతి

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఆదివారం రోజున జులై 6న బాబు జగ్జీవన్ రామ్ గారి 39 వ వర్ధంతి సందర్భంగా మాదిగ రాజకీయ పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆరు బాగయ్య మాదిగ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు స్వతంత్ర సమరయోధు డు దళిత ఉద్యమ నేత రిజర్వేషన్ల పరిరక్షకుడు డాక్టర్ బాబు జగజీవన్ రామ్ గారు ఆయన ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతున్ని కోరుతున్నాము ఆయన చేసిన సేవలు భారత దేశంలో ఇప్పటికీ గుర్తుండిపోయే విధంగా వివిధ ప్రభుత్వాలు కాల్ చేస్తున్నారు కార్యక్రమాలను సరి అయిన రీతిలో నిధులు కేటాయించకపోవడం శోచనీయం అన్నారు.

# చిన్న మల్లారెడ్డి బిజెపి అధ్యక్షుడిగా వడ్ల చంద్రకాంత్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి మండలం చిన్నమల్లారెడ్డి గ్రామ బిజెపి అధ్యక్షుడిగా వడ్ల చంద్రకాంత్ ను ఆదివారం గ్రామ బిజెపి కార్యకర్తలు, నాయకులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ కుంటా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేయాలని, బాధ్యతాయుతంగా పనిచేసి ప్రజలకు మరింత చేరువ కావాలని వారు ఆకాంక్షించారు. గ్రామ బిజెపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# కామారెడ్డి జిల్లాలో పోలియో నిర్మూలన కు రోటరీ క్లబ్ కృషి

## - రోటరీ క్లబ్ గవర్నర్ హరిహర ప్రసాద్


**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**




అంతర్జాతీయంగా పేరుపొందిన రోటరీ క్లబ్ లో లక్షల మంది సభ్యులు ఉన్నారని,పోలియో వ్యాధి నివారణ లో అతి ముఖ్య పాత్ర పోషించినదని రోటరీ క్లబ్ గవర్నర్ హరిహర ప్రసాద్ అన్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఆదివారం రోటరీ ఆడిటోరియంలో నిర్వహించిన 51వ రోటరీ ఇన్స్టాలేషన్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. విద్య, వైద్యం తో పాటు సామాజిక సేవ, పర్యావరణ పరిరక్షణ ధ్యేయంగా ముందుకు వెళుతుందన్నారు. ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావచ్చు అని తెలిపారు. రోటరీ క్లబ్ ఎంతో కృషి చేసిందని రోటరీ గవర్నర్ హరిహర ప్రసాద్ అన్నారు. రోటరీలో సభ్యులుగా చేరితే ఎంతో సమాజసేవ చేయవచ్చని అన్నారు. కామారెడ్డి రోటరీ క్లబ్ అధ్యక్షునిగా జై శంకర్, కార్యదర్శిగా సబ్బని కృష్ణ హరి, రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ గా జైపాల్ రెడ్డి, పున్న రాజేష్ సీనియర్ ప్రతినిధులు శ్రీశైలం డాక్టర్ బాలరాజు డాక్టర్ విజయ్ కుమార్ దానం జై సుధాకర్ లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో హనుమంత్ రెడ్డి మాట్లాడుతూ కామారెడ్డి రోటరీకి విశిష్ట స్థానం ఉందని అనేక సంవత్సరాల నుంచి సేవలు చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్ర మంలో నిజాంబాద్, ఆర్మూర్ రోటరీ సభ్యులు అమర్, సంతోష్, దత్తాద్రి, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు గారి జన్మదిన వేడుకలు

**సూర్య పిట్లం**



ఈరోజు పిట్లం మండల కేంద్రంలోని సాయి గార్డెన్ లో ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు గారి జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల మధ్య అంగరంగ వైభవంగా జరిగాయి.ముందుగా తిమ్మనగర్ రోడ్ దగ్గర తమ అభిమాన నాయకుడు తోట లక్ష్మీ కాంతారావు గారికి ఘన స్వాగతం పలికి అక్కడి నుండి సాయి గార్డెన్ వరకు భారీ ర్యాలీగా వెళ్లారు.. గజ మాలలు, పుష్పగుచ్చాలు, శాలువాలతో ఎమ్మెల్యే గారిని ఘనంగా సత్కరించారు.జన్మదిన వేడుకలలో ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.. ప్రత్యేకంగా తయారు చేసిన భారీ కేకులను ఎమ్మెల్యే గారి చేత కట్ చేయించి తమ అభిమాన నాయకుడికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.కొందరు అభిమానులు, కార్యకర్తలు ప్రత్యేకంగా తయారు చేయించిన ఫోటో ఫ్రేమ్ లను ఎమ్మెల్యే గారికి బహూకరించారు.ఈ వేడుకలలో కళాకారుల ఆట పాటలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఎమ్మెల్యే గారి జన్మదిన సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు పలు సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.జన నాయకుడి జన్మదిన వేడుకలతో జుక్కల్ నియోజకవర్గం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ.తన జన్మదినం జుక్కల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజల మధ్య జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని చెప్పారు.జుక్కల్ ప్రజలకు సేవ చేయడానికి తన జీవితాన్ని అంకితం చేస్తున్నాని అన్నారు.. నియోజకవర్గ ప్రజల దీవెనలు, ఆశీస్సులు,ప్రేమాభిమానాలు ఎల్లప్పుడూ ఇలాగే ఉండాలని కోరుకున్నారు.



# సాలూర లో బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి

## - నివాళులు అర్పించిన ఎమ్మార్పీఎస్ నాయకులు

**సూర్య బోధన్ రూరల్**



అణగారిన వర్గాల అభి వృద్ధి కోసం అలు పెరుగని కృషిచేసిన మహనీయుడు, మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 39వ వర్ధంతి సందర్భంగా సాలూరా మండల కేంద్రంలో గ్రామ ఎమ్మార్పీఎస్ నాయకుల ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు లింబారి లక్ష్మణ్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ ఉప ప్రధానిగా ఉన్న సమయంలో దేశంలో ఎన్నో సంస్కరణలను అమలు చేశారని, బడుగు బలహీన వర్గాల ప్రజల సంక్షేమం కోసం ఆయన పని చేశారని అన్నారు. ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సాలూరా గ్రామ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు సుభాష్ మరియు నాయకులు రవి, జేఎల్ఎం చంటి, మెందూరు లక్ష్మయ్య, నాగురావు, చాందు, సంతోష్, గ్రామ పెద్దలు నాగరాజ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వంచాటిన బాన్సువాడ ప్రభుత్వ ఉపాధ్యాయులు

**సూర్య -బాన్సువాడరూరల్**



భద్రాద్రికొత్తగూడెంజిల్లాలోవిధులకు వెళ్తున్న క్రమంలో ఎంఐఎస్ కోఆర్డినేటర్ రాజేష్ జూన్ 30న రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. కుటుంబం పెద్దదిక్కు కోల్పోవడంతో కుటుంబానికి ఆర్థిక సహాయం అందించాలనిబాన్సువాడమండలఉపాధ్యాయులు వాట్సాప్ గ్రూప్ లో పోస్ట్ చేయడంతో 24 గంటల్లో90మంది ఉపాధ్యాయులు స్పందించారు. రూ. 51,073 లు జమ చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అంకంపాలెంలోని వారి కుటుంబ సభ్యులను శనివారం మండల విద్యాధికారి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో కలిసి ఆర్థిక సహాయం అందజేశారు. వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి ఓదార్చారు. వారు జమ చేసిన నగదును మృతుని కుమారుని పేరు మీద ఫిక్స్ డిపాజిట్ చేసి ఆ పత్రాలను వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో ఉపాధ్యాయులు మంద ప్రవీణ్, దాసరి రవీందర్, నాగార్జున్ పాల్గొన్నారు.

# బాన్సువాడ నుంచి తీర్థయాత్ర టూర్ ప్యాకేజీ

**సూర్య- బాన్సువాడరూరల్**



పుణ్యక్షేత్రాలకు వెళ్లేందుకు ఆర్టీసీ డిపో ప్రత్యేక టూర్ ప్యాకేజీలు కేటాయిస్తోంది. బాన్సువాడ డిపో నుంచి వారం రోజులకు ఒక తీర్థయాత్ర టూర్ ప్యాకేజీ బస్సును ప్రయాణికుల కోసం అందుబాటులోకి తీసుకొస్తుంది. తక్కువ ఖర్చుతో పుణ్యక్షేత్రాలు, విహారయాత్రలకు వెళ్లాలనుకునే వారికి ఈ టూర్ ప్యాకేజీలు ఉపయోగపడుతున్నాయి. కర్ణాటక పుణ్యక్షేత్ర దర్శనాలు బాన్సువాడ డిపో నుంచి కర్ణాటక రాష్ట్రం జర్వాసంగం మహదేవుని దర్శనం, బీదర్ నర్సింహాస్వామి దర్శనం, గానుగాపురం దత్తాత్రేయుని దర్శనానికి ప్రత్యేక డీలక్స్ బస్సును ఈనెల 10న బాన్సువాడ డిపో నుంచి వేస్తున్నట్లు డీఎం సరితాదేవి తెలిపారు. బాన్సువాడ నుంచి ఉదయం ఆరు గంటలకు బయలు దేరుతుందని, రాత్రి 12 గంటలకు బాన్సువాడకు చేరుకుంటుందని తెలిపారు. టికెట్ ధర పెద్దలకు రూ.1300, పిల్లలకు రూ. 650 ఉందని, టికెట్స్ కోసం గోపికృష్ణ 9063408477 నంబర్కు సంప్రదించాలని ఆమె కోరారు.

# భక్తిశ్రద్ధలతో తొలి ఏకాదశి వేడుకలు

**సూర్య- నవీపేట్**

సాధారణంగా హిందువులు తిథులలో ఏకాదశిని విశిష్టమైనదిగా భావిస్తారు. ఒక సంవత్సరంలో 24 ఏకాదశులు వస్తాయి. అందులో ఆషాడమాసం శుద్ధ ఏకాదశి అత్యంత పవిత్రమైనది. ఆషాడమాసంలో వచ్చే తొలి ఏకాదశిని పురస్కరించుకొని యంచ గ్రామంలో గోదావరి నది తీరాన గుట్టపై వెలసిన పాండురంగ విఠలేశ్వర ఆలయనికి గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం హనుమాన్ ఆలయం నుండి ఊరేగింపుగా కాలినడకన గుట్ట పైకి చేరుకొని విఠలేశ్వర స్వామికి నూతన వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలి ఏకాదశి



కావడంతో నిజామాబాద్, నిర్మల్, మహారాష్ట్ర ప్రాంతాల నుండి ఉదయాన్నే భక్తులు భారీగా ఆలయానికి తరలి రావడంతో విఠలేశ్వర స్వామి ఆలయం కిటకిటలాడుతూ కనిపించింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ. మహావిష్ణువుకు అత్యంత ప్రీతికరమైన రోజు కావున ఈరోజు భక్తులు ఉపవాసం ఉండి విష్ణుమూర్తి రూపంలో ఉన్న పాండురంగ స్వామిని భక్తిశ్రద్ధలతో పూజిస్తే మోక్షం లభిస్తుందని నమ్ముతారని. తొలి ఏకాదశి ఉపవాస దీక్ష చేసేవారు సోమవారం ద్వాదశి కావడంతో గుట్టపై వెలిసిన పాండురంగ ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది కావున ఉపవాస దీక్ష చేస్తున్నవారు ఇక్కడికి వచ్చి విరమించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో. గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు సాయిలు, ఆలయ కమిటీ అధ్యక్షుడు రాజేశ్వర్, సొసైటీ డైరెక్టర్ ధర్మాజీ, మాజీ సర్పంచులు లింగారెడ్డి, ప్రవీణ్ కుమార్, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు

**సూర్య- నసురుల్లాబాద్**



బాన్సువాడ నియోజకవర్గం నసురుల్లాబాద్ మండలంలోని నాచుపల్లి గ్రామంలో ని తెలంగాణ మినీ గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మేర యువ భారత్ ,సేవా సంఘ్ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మై భారత్ వాలంటీర్ సునీల్ రాథోడ్ మాట్లాడుతూ అఖండ భరతభూమి కోసం ప్రాణాలర్పించిన మహా నేత శ్యాంప్ర శ్యాం ప్రసాద్ ముఖర్జీ అని కొనియాడారు. ఆయన జయంతి సందర్భంగా బాలికలకు చిత్రలేఖన పోటీలు, క్విజ్ పోటీలను నిర్వహించారు. విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రియ దర్శిని,కల్యాణి,సునీత తదితరులు పాల్గొన్నారు.

## బాల్కొండ ఎస్సై గా బాధ్యతలు చేపట్టిన శైలేందర్

**సూర్య బాల్కొండ**




బాల్కొండ ఎస్సైగా కే శైలేందర్ ఆదివారం బాధ్యతలు చేపట్టారు, ఇక్కడ విధులు నిరహించిన ఎస్సై బి నరేష్ ఆదిలాబాద్ హెడ్ క్వార్టర్స్ కు వెళ్లారు, నిజామాబాద్ జిల్లా హెడ్ క్వార్టర్ నుండి బాల్కొండ ఎస్సై గా పోస్టింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించలని కోరారు, మండలంలో శాంతి భద్రతలు ఊల్లంగిస్తే ఉపేక్షిచేది లేదని పేర్కొన్నారు.

## పాటల సీడీ ఆవిష్కరించిన ఎమ్మెల్యే.

**సూర్య పిట్లం**



మండల కేంద్రంలో ఆదివారం జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జుక్కల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ అధ్యక్షుడు బాలరాజు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు పేరు పై రూపొందించిన పాటల సీడీ నీ ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## బంజారా నాయకులను సన్మానించిన టిడిపి మండల అధ్యక్షుడు భీమ్రావ్

**సూర్య,లింగంపేట్**

లింగంపేట్ బంజారా మండల అధ్యక్షుడు జాదవ్ దేవిదాస్ ను కార్యవర్గ సభ్యులను తెలుగు తెలుగుదేశం పార్టీ లింగంపేట్ మండల అధ్యక్షుడు భీమ్రావ్ ఆదివారం షాలువలు కప్పి ఘనంగా సన్మానించారు.ఆయన ఆదివారం మండల కేంద్రంలోని బంజారా కమ్యూనిటీ హాల్లో వారిని కలిసి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ జాతి అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేయాలని వారికి సూచించారు. వీరి వెంట టిడిపి నాయకులు తదితరులు ఉన్నారు.





## పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుమల గంగాధర్ జన్మదిన వేడుకలు

**సూర్య కోరుట్ల టౌన్.**

కోరుట్ల పట్టణంలో గల జువ్వాడి భవన్ లో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం పట్టణ కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదాల నాయకులు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మునుమందు మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని మనస్ఫూర్తిగా వేడుకుంటున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం, కోరుట్ల పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రిజ్వాన్ పాషా,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆడేపు మధు,ఎంబేరి సత్యనారాయణ,చిట్యాల లక్ష్మణ్,తేడ్డు విజయ్ కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గాభవానీ అమ్మవారికి మక్క కంకులు, నిమ్మకాయల మాలల అలంకరణ

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ నగునూర్‌లోని శ్రీదుర్గాభవానీ ఆలయంలో జరుగుతున్న ఆషాడమాసం శాకంబరీ ఉత్సవాలలో భాగంగా ఆదివారం శ్రీదుర్గాభవానీ అమ్మవారిని మక్క కంకులు, నిమ్మకాయల మాలలతో అలంకరించారు. అమ్మవారికి ఆలయ పూజరులు విశేష హారతులు, ప్రత్యేక పూజలను ఘనంగా నిర్వహించారు. ఈ పూజల్లో ఆలయ ఫౌండర్ చైర్మెన్ వంగల లక్ష్మన్, ఆలయ కమిటి సభ్యులతోపాటు భక్తులు పాల్గొన్నారు.

## ఐఎన్టియుసి కృషితో క్వార్టర్స్ కి పెయింటింగ్ కోసం రూ.20 లక్షలు మంజూరు

**- ఆర్జీ-3 ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి**

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఆర్జీ-3 డివిజన్ లోని అన్ని క్వార్టర్స్ కి పెయింటింగ్ కోసం ఐఎన్టియుసి కృషితో రూ.20 లక్షలు మంజూరు అయినట్లు ఆర్జీ-3 ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి తెలిపారు. ఆర్జీ-3 ఏరియాలోని అన్ని క్వార్టర్స్ కి పెయింటింగ్ కోసం వివిధ మీటింగ్ లలో చర్చించి, పలుమార్లు యాజమాన్యానికి విన్నవించగా పెయింటింగ్ వేయడానికి రూ.20 లక్షలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. త్వరలోనే పనులు ప్రారంభించడం జరుగుతుందని, దీంతో కార్మికుల కాలనీలలో ఉల్లాసవసవంతమైన వాతావరణం ఏర్పాటు అవుతుందన్నారు.



## ప్రసాద్ కుటుంబాన్ని పరామర్శించిన కేకే

**సూర్య సిరిసిల్ల టౌన్**

గుండెపోటుతో మృతి చెందిన టీవీ9 విలేఖరి గర్దాస్ ప్రసాద్ కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి పరామర్శించారు.గుండెపోటుతో మరణం పొందిన టీవీ9 విలేఖరి గర్దాస్ ప్రసాద్ కుటుంబ సభ్యులను కేకే మహేందర్ రెడ్డి పరామర్శించారు.వారి కుటుంబానికి పార్టీ అన్ని విధాల అండగా ఉంటుందని తెలిపారు.నిలువ నీడలేని ఆ కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు ఇప్పిస్తామని భరోసా ఇచ్చారు.దీంతోపాటు కొంత ఆర్థిక సహాయాన్ని అందించారు.

## కుమార్తె వైద్యానికి అప్పులు.. తీర్చలేక తండ్రి సూసైడ్

**సూర్య వీర్నపల్లి**

వీర్నపల్లి మండలం వన్ పల్లి చెందిన కుమ్మరి పోచయ్య (65) ఆర్థిక ఇబ్బందులతో తెల్లవారుజామున చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. గ్రామస్థులు తెలిపిన వివరాలు.ఆయన కుమార్తె తిరుమల(25) చిన్నతనం నుంచే అనారోగ్యంతో బాధపడుతుండటంతో ఆమె వైద్య ఖర్చుల నిమిత్తం రూ. లక్షల్లో అప్పులు చేశాడు. వాటిని తీర్చలేక తీవ్ర మనోవేదనకు గురైన అతడు సూసైడ్ చేసుకున్నాడు.పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.తండ్రికి చితికి నిప్పు పెట్టిన కూతురు తిరుమల

## యువకుడి ఆత్మహత్య

**సూర్య, వేములవాడ**



వేములవాడ పట్టణంలోని మటన్ మార్కెట్ ఏరియాలో ఆదివారం రోహిత్ (24) అర్ధరాత్రి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. రోహిత్ వేణుగోపాల్-రాణి దంపతుల మొదటి కుమారుడు. బీటెక్ చదువుతున్నట్లు సమాచారం. ఆత్మహత్యకు గల కారణాలు ఇంకా పూర్తిగా తెలియాల్సి ఉంది. స్థానికులు తెలిపిన సమాచారం ప్రకారం, రోహిత్ కొంతకాలంగా మానసిక ఒత్తిడితో బాధపడుతున్నట్టు తెలుస్తోంది. ఈ ఘటనపై పూర్తి వివరాలు ఇంకా వెలుగు చూడాల్సి ఉంది. ఈ ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని కలిగించింది.

## ఘర్షణకు దారి తీసిన గెట్టు పంచాయితీ

**సూర్య - కథలాపూర్**



మండల కేంద్రానికి చెందిన తిక్క మల్లేష్ ను ఆదివారం అదే గ్రామానికి చెందిన తిక్క రాహుల్,ఆదిత్య లు దాడి చేసినట్లు స్థానికులు తెలిపారు.పొలం గట్టు వద్దకు దారి లేదని రాహులు శనివారం రోడ్డుకు అడ్డంగా గోతి తీయడంతో మల్లేష్, రాహుల్ లు గొడవ పడ్డారు, మల్లేశ్ ట్రాక్టర్ తో గోతిని పూడ్చడంతో కోపోద్రిక్తుడైన రాహుల్, ఆదిత్య లు మల్లేశ్ పై దాడి చేశారు.దీంతో ఆయనను హాస్పిటల్ కు తరలించి కూతురు ఇచ్చిన పిర్యాదు మేరకు భాదితుల పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై నవీన్ కుమార్ తెలిపారు.

## భక్తిశ్రద్ధలతో తొలి ఏకాదశి పండుగ వేడుకలు

**- కిటకిటలాడిన దేవాలయాలు**

**సూర్య, హుజురాబాద్**

హిందువులు సాంప్రదాయ బద్ధంగా తొలి ఏకాదశి పండుగను ఆదివారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. పండుగలు పురస్కరించుకుని పట్టణంలోని పలు వైష్ణవ దేవాలయాలకు భక్తులు తరలిరావడంతో దేవాలయాలు కిటకిటలాడాయి. తొలి ఏకాదశి పండుగ హిందువులకు ఈ ఏడాదిలో వచ్చే మొదటి పండుగ. ప్రతి ఒక్కరు ధనిక, బీద అనే భేదం లేకుండా ప్రతి ఒక్కరూ ప్రతి ఇంట్లో జరుపుకునే పండగ తొలి ఏకాదశి. పండుగను పురస్కరించుకొని మహిళలు తమ ఇళ్ళల్లో శుభ్రం చేసుకుని అనంతరం దేవత విగ్రహాలను శుభ్రం చేసి చక్కగా అలంకరింప చేస్తారు. ప్రత్యేక పూజలు అనంతరం పిండి వంటలు చేసుకుంటారు. తొలి ఏకాదశి పండుగ రోజున దేవాలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేస్తారు. పండగ రోజు ఏదో ఒక కొత్త ధనంతో ఉండాలని సంకల్పంతో కొత్త కుండను కొనుగోలు చేసి ఇంటికి తీసుకెళ్తారు. విష్ణుమూర్తికి ఇష్టమైన ఈరోజు ను పురస్కరించుకొని చాలా మంది ఉపవాసాలు ఉంటారు.